teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 365 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 29 మే 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## పాకిస్తాన్ సరిహద్దు జిల్లాల్లో నేడు మాక్ డ్రిల్



న్యూ ఢిల్లీ, మే 28 (తీన్మార్ న్యూస్): పాకిస్తాన్ సరిహద్దు జిల్లాల్లో నేడు పౌర రక్షణ మాక్ డ్రిల్ నిర్వహించబడుతుంది. ఈ వ్యాయామం గుజరాత్, రాజస్థాన్ మరియు జమ్మూ కాశ్మీర్‌లలో జరుగుతుంది. ఈ డ్రిల్ సమయంలో, అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి అవసరమైన నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడానికి అధికారులు ప్రదర్శనలు మరియు శిక్షణా సెషన్‌లను అందిస్తారు. వివిధ మత సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, ఎన్సీసీ క్యాడెట్‌లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ వ్యాయామంలో పాల్గొంటారు.

# తెలంగాణలో హెవీ రెయిన్ ఫాల్

భారీ నుంచి అతిభారీ వర్షాలు
రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన నైరుతి రుతుపవనాలు
హెచ్చరికలు జారీ చేసిన వాతవరణ శాఖ

నైరుతి రుతుపవనాలు తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాయి. మంగళవారం (మే 27) దక్షిణాన మహబూబ్ నగర్ లోకి ఎంట్రీ ఇచ్చిన నైరుతి బుధవారం (మే 28) మొత్తం రాష్ట్రమంతా వ్యాపించాయి. దీంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.





ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో

## కేసీఆర్‌తో హరీష్‌రావు భేటీ

కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ నోటీసులపై చర్చ
సమస్యల గురించి సమగ్రంగా ఆరా తీశారని సమాచారం

02



## రైతులకు కేంద్రం శుభవార్త


14 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ నిర్ణయం

రైతుల కోసం కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు
కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను వెల్లడి



న్యూ ఢిల్లీ, మే 28 (తీన్మార్ న్యూస్): కేంద్ర కేబినెట్ బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. ఇందులో రైతుల కోసం, అభివృద్ధి కోసం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈఎంఎస్ పీ కోసం రూ.2 లక్షల 70 వేల కోట్లు కేంద్రం కేటాయించినట్టు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో రైతులు పండించిన పంటలకు మంచి ధర వస్తుందని, వారి ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. రైతు సంక్షేమం కోసం

మిగతా 2 లో




## ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం

అనే నినాదంతో మరో సరికొత్త పథకానికి సర్కార్ శ్రీకారం
చర్యలు మొదలు పెట్టిన మహిళా, శిశు సంక్షేమ శాఖ

హైదరాబాద్, మే 28 (తీన్మార్ న్యూస్): ఆరోగ్య తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. తాజాగా 'ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం' అనే నినాదంతో మరో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న

మిగతా 2 లో

## రాష్ట్ర హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పేరు

సిఫార్సు చేస్తూ సుప్రీం కోర్టు కొలీజియం నిర్ణయం
జస్టిస్ టి.వినోద్ కుమార్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ





## పంటనష్టం అంచనా నివేదికను అందజేసిన వ్యవసాయ శాఖ

29 జిల్లాల్లో 5,528 ఎకరాలలో నష్టం సంభవించిందని అంచనా

హైదరాబాద్, మే 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగిన

మిగతా 2 లో

కాళేశ్వరం, అనుబంధ ప్రాజెక్టులపై

## సర్కార్ కీలక అడుగు

బ్యారేజీల పునరుద్ధరణకు నిపుణుల కమిటీ ఏర్పాటు
ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, మే 28 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టులైన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల విషయంలో తెలంగాణ సర్కార్ కీలక అడుగు వేసింది. ఈ మేరకు బ్యారేజీల పునరుద్ధరణకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ కమిటీకి చైర్మన్‌గా నీటి పారుదల రంగంలో అనుభవజ్ఞుడు, కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఏబీ పాండ్య ను నియమించింది. అయితే, కమిటీలో మొత్తం ఏడుగురు సభ్యులకు చోటు కల్పించగా అందులో ఇద్దరు గెస్ట్ ఎక్స్‌పర్ట్స్

మిగతా 2 లో






## నేడు హైదరాబాద్‌లోని బాచుపల్లిలో జై హింద్ యాత్ర

ర్యాలీలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో

## జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరీ పత్రాలు ప్రొసీడింగ్స్

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, మే 28 (తీన్మార్ న్యూస్): యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని

మిగతా 2 లో




## బాసర IIIT ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల




వీసీ ప్రొఫెసర్ వెంకట రమణ, డైరెక్టర్ ప్రొ. సతీష్ ప్రకటన

తెలంగాణ బ్యూరో, మే 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసర IIIT ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. 2025-26 విద్యా

మిగతా 2 లో



## కాళేశ్వరం పుష్కర హుండీ లెక్కింపు

64 రోజులకు గాను 1,36,28,099 రూ. ఆదాయం
హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత వెల్లడి

.. వివరాలు 2లో

# హెవీ రెయిన్ ఫాల్



తెలంగాణ బ్యూరో, మే 28 (తీన్మార్ న్యూస్): నైరుతి రుతుపవనాలు తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాయి. మంగళవారం (మే 27) దక్షిణాన మహబూబ్ నగర్ లోకి ఎంట్రీ ఇచ్చిన నైరుతి బుధవారం (మే 28) మొత్తం రాష్ట్రమంతా వ్యాపించాయి. దీంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. గాలి విచ్ఛిన్నత కారణంగా నాలుగు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ్టి నుంచి రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. రుతుపవనాల రాకతో ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

**ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్:**

నైరుతి రుతుపవనాల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా హెవీ రెయిన్ ఫాల్ ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు. దీంతో రైతులు, మత్స్యకారులు, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

రుతుపవనాలు వేగంగా కదిలి రాష్ట్రమంతా వ్యాపించడంతో కొన్ని జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ జారీ చేశారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే రాష్ట్రాలే కాకుండా.. మిగతా అన్ని జిల్లాల్లో సాధారణం నుంచి తేలికపాటి, అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తావావరణ కేంద్రం తెలిపింది. గత కొన్నాళ్లుగా కురుస్తున్న వానల కారణంగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం సాధనకంటే ఏడు నుంచి తొమ్మిది డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు తెలిపారు.

నైరుతి రుతుపవనాల కారణంగా.. రేపు, ఎల్లుండి (మే 29, 30) కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్స్ జారీ చేశారు అధికారులు.

## రైతులకు కేంద్రం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ స్కీమ్‌ను కూడా ఆమోదించారు. దీని ద్వారా రైతులు తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించి, వారిపై ఆర్థిక భారం తగ్గించేలా చర్యలు తీసుకోనున్నారు. అలాగే, ముఖ్యమైన మూడు మార్గాలలో 4-లేన్ల రహదారుల నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలోని వార్ధా-బల్లార్షా, మధ్యప్రదేశ్‌లోని రత్లాం-నాగ్దా, ఆంధ్రప్రదేశ్‌లోని బద్వేల్-నెల్లూరు మధ్య 4-లేన్ల రహదారులు నిర్మిస్తారు. ఈ రహదారులు రవాణా సౌలభ్యం పెంచి, ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ తెలియజేశారు. ఈ నిర్ణయాలు రైతులకు, సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయని కేంద్రం భావిస్తోంది.

**14 రకాల పంటలకు కనీస మద్దతు ధర వివరాలు ఇలా ఉన్నాయి:**

వరి: క్వింటాల్‌కు రూ.69 పెరిగి, ధర రూ.2,369కి చేరింది.
జొన్నలు: రూ.328 పెరిగి, క్వింటాల్ ధర రూ.3,699 అయింది.
సజ్జలు: రూ.150 పెరిగి, ధర రూ.2,775 అయింది.
రాగులు: రూ.596 పెరిగి, ధర రూ.4,886 అయింది.
వేరుశెనగ: రూ.480 పెరిగి, క్వింటాల్ ధర రూ.7,263 అయింది.
మొక్కజొన్న: రూ.175 పెరిగి, ధర రూ.2,400 అయింది.
కందిపప్పు: రూ.450 పెరిగి, ధర రూ.8,000 అయింది.
పెసర్లు: రూ.86 పెరిగి, ధర రూ.8,768 అయింది.
మినుములు: రూ.400 పెరిగి, ధర రూ.7,800 అయింది.
పొద్దుతిరుగుడు: రూ.441 పెరిగి, ధర రూ.7,721 అయింది.
సోయాబీన్: రూ.436 పెరిగి, ధర రూ.5,328 అయింది.
కుసుములు: రూ.579 పెరిగి, ధర రూ.9,846 అయింది.
ఒలిసెలు (నైజర్ సీడ్): రూ.820 పెరిగి, ధర రూ.9,537 అయింది.
పత్తి: క్వింటాల్‌కు రూ.589 పెరిగి, ధర రూ.8,110 (మంచి క్వాలిటీ) అయింది.

## కాళేశ్వరం పుష్కర హుండీ లెక్కింపు

జయశంకర్ భూపాలపల్లి, మే 28 (తీన్మార్ న్యూస్): దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం పుష్కరాలు ఘనంగా ముగిశాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతదితర రాష్ట్రాల నుంచి భక్తులు దర్శించుకునిపుణ్యస్నానాలు ఆచరించారు. పుష్కరాలు ముగిసిన సందర్భంగా సర్వస్తి ఆలయంలోని పుష్కర హుండీ లెక్కించారు ఆలయ సిబ్బంది. కాళేశ్వరం ఆలయానికి సరస్వతి పుష్కరాలు 12 రోజులు సహా మొత్తం 64 రోజులకు గాను 1,36,28,099/- రూపాయల ఆదాయం వచ్చినట్లు హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సహాయ కమీషనర్ ఆర్ సునిత పాల్గొన్నారు. పుష్కరాలకు వివిధ ఏర్పాట్ల ద్వారా మొత్తం కోటి 36 లక్షల రూపాయలు వచ్చినట్లు తెలిపారు. గదుల ద్వారా లక్షా 71 వేలు, హోమాల ద్వారా లక్షా 23 వేలు, శీఘ్రదర్శనం ద్వారా 5 లక్షల 60 వేలు, ప్రసాదాల ద్వారా 1,38,36,552, హుండీల ఆదాయం 1,36,28,099 కలిపి మొత్తం 2,83,18,651, అనగా2 కోట్ల 83 లక్షల, 18 వేల 651 రూపాయలు వచ్చినట్లు లెక్కింపు తర్వాత తెలిపారు. డబ్బుతో పాటు భక్తులు ప్రసాదించి మిశ్రమ బంగారం 15 గ్రాములు, మిశ్రమ వెండి 1-750 గ్రాములు వచ్చినట్లు పర్యవేక్షణాధికారి నందనం కవిత వెల్లడించారు

## జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరీ పత్రాలు ప్రొసీడింగ్స్


మొదటి పేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద రూ. 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్దిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక చౌహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం

మొదటి పేజీ తరువాయి




కౌమార బాలికలకు పోషకాహారాన్ని అందజేసేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ చర్యలు మొదలు పెట్టింది. ఇందిరమ్మ అమృతం పేరుతో కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు పల్లి, చిరుధాన్యాలతో తయారు చేసిన చిక్కీలను ప్రతి నెల అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచింతగా పంపిణీ చేయనున్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఎంపిక చేశారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, రాష్ట్రంలో 64.7 శాతం కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర సర్కార్ ఈ పథకాన్ని రూపొందించింది. 'ఇందిరమ్మ అమృతం' పేరుతో 14 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సున్న కౌమార బాలికలకు పోషకాహారంగా పల్లి, చిరుధాన్యాలతో తయారైన చిక్కీలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

**నెలకు రెండు సార్లు పంణీ**

రోజూ ఒకటి చొప్పున ఒక్కో బాలికకు నెలకు 30 చిక్కీలు అందజేస్తారు. ఒక్కో చిక్కీలో సుమారు 600 కేలరీలు, 18-20 గ్రాముల ప్రోటీన్లు, వీటితో పాటు అవసరమైన మైక్రో న్యూట్రియెంట్లు ఉంటాయి. పదిహేను చిక్కీల చొప్పున, నెలకు రెండు సార్లు అంగన్వాడీ కేంద్రాల్లో కౌమార బాలికలకు ఇందిరమ్మ అమృతం' కిట్లను అందజేయన్నారు. బాలికల ఆరోగ్య స్థితిని అంచనా వేసేందుకు ఆరోగ్యశాఖ హెచ్‌బీ పరీక్షలు నిర్వహించనుంది. ఈ సమస్య ఉన్న బాలికలను గుర్తించి వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందిస్తారు. దీంతో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-సెర్ప్ సహకారంతో బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపడతారు. రక్తహీనత తగ్గింపుతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో కౌమార బాలికలకు పోషకాహార చైతన్యం, బాల్య వివాహాలపై అవగాహన, ఆరోగ్యం, పరిశుభ్రతపై మహిళా శిశు సంక్షేమ శాఖ అవగాహన కల్పించనుంది. అంతే కాకుండా వారికి నైపుణ్యాభివృద్ధికి శిక్షణ తరగతులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కౌమార బాలికలకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**పైలట్ ప్రాజెక్టు కింద మూడు జిల్లాలు ఎంపిక**

ఇందిరమ్మ అమృతం పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో మూడు జిల్లాలను ఎంపిక చేశారు. మొదటిసారిగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా మొదటి పారిగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో మొత్తం 50,269 మంది కౌమార బాలికలు లబ్ధిపొందనున్నారు. జిల్లాల వారిగా భద్రాద్రి కొత్తగూడెం - 23,399 మంది బాలికలు, కుమ్రం భీం ఆసిఫాబాద్ - 18,230 మంది బాలికలు, జయశంకర్ భూపాలపల్లి - 8,640 మంది బాలికలు ఉన్నారు.

**నేడే ప్రారంభం**

ఇందిరమ్మ అమృతం పథకాన్ని గురువారం భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా గురువారం ప్రారంభించనున్నారు. ఈ పథకం అమలు చేయనున్న భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మహిళా శిశు సంక్షేమ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**బాలికలలో స్వీయ భద్రత పట్ల అవగాహన పెరిగేలా చర్యలు: సీతక్క**

ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అయితే మారుతున్న ఆహార అలవాట్లు, జీవన శైలిలో వస్తున్న మార్పులు, మరియు ఇతర ఆరోగ్యకారణాల వలన అనేక మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రాథమిక దశలోనే గుర్తించి, తగిన సమయంలో చర్యలు తీసుకోవడం అత్యవసరమని, అందుకే కౌమార దశ నుంచే రక్తహీనతను తగ్గించేందుకు 'ఇందిరమ్మ అమృతం' పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ పథకం ద్వారా కౌమార బాలికలకు పోషకాహారం మాత్రమే కాకుండా, ఆరోగ్య సంరక్షణ, స్వీయ భద్రత పట్ల అవగాహన పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకాన్ని మొదటి దశలో రక్తహీనత శాతం అత్యధికంగా నమోదైన మూడు జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పొందిన అనుభవాల ఆధారంగా, పథకాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల ఆరోగ్య పరిరక్షణలో 'ఇందిరమ్మ అమృతం' కీలకంగా నిలవనుంది. అందుకే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగం కావాలని కౌమార బాలికలకు విజ్ఞప్తి చేస్తున్నామని మంత్రి అన్నారు.

## బాసర IIIT ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల




మొదటి పేజీ తరువాయి

సంవత్సరానికి 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం ఈ నోటిఫికేషన్ విడుదలైనట్టు RGUKT వీసీ ప్రొఫెసర్ వెంకట రమణ, డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ ఓ ప్రకటన విడుదల చేశారు.

నోటిఫికేషన్ వివరాలు: ప్రోగ్రామ్: 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ (2 సంవత్సరాల ప్రీ-యూనివర్సిటీ కోర్సు + 4 సంవత్సరాల బీ.టెక్).

సీట్లు: మొత్తం 1,500 సీట్లు. 85% సీట్లు తెలంగాణ స్థానిక విద్యార్థులకు, 15% సీట్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు మెరిట్ ఆధారంగా కేటాయిస్తారు. 5% సీట్లు గ్లోబల్ కేటగిరీ (ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాల్లోని భారతీయుల పిల్లలు), 2% సీట్లు అంతర్జాతీయ/ NRI విద్యార్థులకు కేటాయిస్తారు.

అర్హత: 2025లో 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణత. వయసు 18 ఏళ్లు మించకూడదు (ఎస్సీ/ఎస్టీ) విద్యార్థులకు 21 ఏళ్లు) 2025 డిసెంబర్ 31 నాటికి.

ఎంపిక విధానం: 10వ తరగతి GPA, సబ్జెక్టుల్లో వచ్చిన గ్రేడ్‌ల ఆధారంగా మెరిట్ ద్వారా ఎంపిక. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 0.4 డిప్రివేషన్ స్కోర్ జోడిస్తారు.

అప్లికేషన్ వివరాలు: ఆన్‌లైన్ దరఖాస్తులు జూన్ 1, 2025 నుంచి జూన్ 22, 2025 వరకు స్వీకరిస్తారు. TS ఆన్‌లైన్ సెంటర్, మీసేవా లేదా వర్సిటీ వెబ్‌సైట్ www.rgukt.ac.inద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫీజు: గ్లోబల్ కేటగిరీకి సంవత్సరానికి రూ.1,37,000, అంతర్జాతీయ NRI విద్యార్థులకు రూ.3,01,000.

కాంటాక్ట్ : వివరాల కోసం www.rgukt.ac.in సందర్శించాలి లేదా admissions@rgukt.ac.inకు ఈమెయిల్ చేయవచ్చు.

ప్రత్యేక కేటగిరీ (CAP, NCC, PH, స్పోర్ట్స్) విద్యార్థుల ధృవీకరణ ప్రక్రియ మే 28 నుంచి మే 31 వరకు నిర్వహించనున్నారు. మరోవైపు ఈ ఏడాది కొత్తగా ఏర్పాటైన మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో కూడా 180 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి.

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ



సిద్దిపేట, మే 28 (తీన్మార్ న్యూస్): సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు బుధవారం నాలుగు గంటల పాటు సమావేశమయ్యారు. ఈ భేటీలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విచారణ కమిషన్ (జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో) జారీ చేసిన నోటీసులు, విజిలెన్స్ నివేదిక, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలపై కీలక చర్చ జరిగినట్టు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సంభవించిన నిర్మాణ లోపాలు, పైల్స్ కుంగిపోవడం, లీకేజీలపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికల్లో పేర్కొన్న లోపాలు, సాంకేతిక సమస్యల గురించి కేసీఆర్ సమగ్రంగా ఆరా తీశారని తెలుస్తోంది. కమిషన్ ముందు ఇప్పటికే హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడి, కమిషన్ అడిగిన ప్రశ్నలు, ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇంజనీర్లు తమ విచారణలో, ప్రాజెక్టు స్థల ఎంపిక, డిజైన్ మార్పులు, నిర్మాణ నిర్ణయాలు కేసీఆర్ సూచనల మేరకే జరిగాయని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ గురించి కూడా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. కాగా కేసీఆర్ జూన్ 5న, హరీష్ రావు జూన్ 6న, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జూన్ 9న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు అందాయి. 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్, ఇప్పటివరకు 100 మందికి పైగా అధికారులను విచారించింది. కాగా విచారణ గడువు జులై 31, 2025 వరకు మరోసారి పొడిగించబడింది.

## కాళేశ్వరం, అనుబంధ ప్రాజెక్టులపై సర్కార్ కీలక అడుగు

మొదటి పేజీ తరువాయి

కూడా అన్నారు. నిపుణుల కమిటీలో చైర్మన్ ఏబీ పాండ్యతో పాటు ఈఎన్సీ జనరల్ అనిల్ కుమార్, ఈఎన్సీ ఓ అండ్ ఎం శ్రీనివాస్, సీడబ్ల్యూసీ డైరెక్టర్ ప్రశాంత్ చంద్ర, సీఈ రామగుండం, రిటైర్డ్ సీఈ సత్యనారాయణ, హైడ్రాలిక్ ఎక్స్‌పర్ట్ సతీష్, జియో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ రమణ మూర్తితో పాటు మరొకరు ఉన్నారు. ఈ కమిటీ ప్రధానంగా కేంద్ర జల సంఘం, పుణెలోని సీడబ్ల్యూపీఆర్ఎస్ ఇచ్చే సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై కసరత్తు చేయనుంది. అదేవిధంగా బ్యారేజీలకు చేయాల్సిన సాంకేతిక పరీక్షలపై సూచలను చేయనుంది. ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రాజెక్టుల పునరుద్ధరణపై నీటి పారుదల శాఖ ఈఎన్సీ కార్యాలయం ఓ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి ఇప్పటికే ప్రభుత్వానికి హ్యాండోవర్ చేసింది.

## రాష్ట్ర హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పేరు



తెలంగాణ బ్యూరో, మే 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పేరును సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ప్రస్తుతం అపరేశ్ కుమార్ సింగ్ త్రిపుర హైకోర్టు సీజేగా విధులు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, సుప్రీం కోర్టు కొలీజియంతో పాటు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తులను తెలంగాణ హైకోర్టుకు తిరిగి పంపాలని సిఫారసు చేశారు. అయితే, ఆ న్యాయమూర్తులు గతంలో ఇతర రాష్ట్రాల హైకోర్టులకు బదిలీ చేయబడ్డారు. ఇక తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ జోయ్‌పాల్‌ను కలకత్తా హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీ చేయాలని ప్రతిపాదించారు. దేశ వ్యాప్తంగా 21 హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ, తిరిగి వెనక్కి పంపడానికి సంబంధించి సిఫార్సులలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులైన జస్టిస్ సి.సుమలత, జస్టిస్ కన్నెగంటి లలితను తెలంగాణ హైకోర్టుకు తిరిగి పంపాలని అనుకుంటున్నారు. అలాగే ప్రస్తుతం పాట్నా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్ రెడ్డిని తెలంగాణ హైకోర్టుకు తిరిగి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.

## పంటనష్టం అంచనా నివేదికను అందజేసిన వ్యవసాయ శాఖ

మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయశాఖ వారు పంటనష్టం అంచనవేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 5,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన రూ.51.528 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మంజూరు చేసింది. ఈ నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని త్వరలోనే నష్టపోయిన రైతుల అకౌంట్లలో జమ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి 36,424 ఏకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4753 ఎకరాలలు మరియు ఇతర పంటలు 477 ఎకరాలలో (ప్రాణహిత వరదల మూలంగా సంభందించిన నష్టం) పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. అయితే మే నెలలో జరిగిన పంటనష్టానికి సంభందించి నివేదిక కూడా సిద్దంచేసి ఈ వారమే పంపగా, వాటికి సంబంధించిన నిధులు మంజూరు కావల్సి ఉన్నదని మంత్రి తెలియజేశారు.

## నేడు హైదరాబాద్‌లోని బాచుపల్లిలో జై హింద్ యాత్ర

హైదరాబాద్, మే 28 (తీన్మార్ న్యూస్): నేడు హైదరాబాద్‌లోని బాచుపల్లిలో జై హింద్ యాత్ర, సభ జరగనుంది. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ యాత్ర, సభను నిర్వహిస్తునారు. కాగా ఈ యాత్ర మధ్యాహ్నం 2 గంటలకు వీఎన్ఆర్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు జరుగనుంది. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు నిజాంపేట్-బాచుపల్లి రోడ్డులోని కేజీఆర్ కన్వెన్షన్‌లో భారీ సభ నిర్వహించనున్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ ఎక్స్-సర్వీస్ మెన్ కమిటీ ఛైర్మన్ కల్నల్ రోహిత్ చౌదరి, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ఓ ప్రకటనలో కోరింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన బీఆర్ఎస్ యువజన నాయకులు



పెద్దమందడి, మే 28 (తీన్మార్ న్యూస్) : మణిగిల్ల గ్రామానికి చెందిన యువకుడు వడ్డెర కొమిరె ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటనపై స్పందించిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు పలుస శ్రీనివాస్ గౌడ్, బుధవారం మరణించిన యువకుడి కుటుంబానికి 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు వడ్డే చంద్రయ్య, పెద్ద ఎల్లయ్య, మందడి శ్రీను, వేణుగోపాల్ రెడ్డి, గుంటి శివసాగర్, వడ్డెర శ్రీను, మహేష్ కుమార్ యాదవ్, సాయికుమార్ చిన్న ఎల్లయ్య, కుమ్మరి బుచ్చయ్య, వడ్డే తిరుపతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నాయకుడి సానుభూతి చర్యను అభినందించారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్:శ్రీనివాస్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు



పెద్దమందడి, మే 28 తీన్మార్ న్యూస్: తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిలిచారని పెద్దమందడి మండల టిడిపి అధ్యక్షుడు వెల్టూర్ పెద్ద శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ తన నటనతో,రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేశారని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కృషి చేసిన మహనీయుడని అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 6 నెలలకే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందని తెలిపారు. తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలమని,తెలుగువారి స్థాయిని పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ముష్టి శ్రీనివాసులు, అశోక్ (చిట్టి),శ్రీనివాసులు, కావలి వెంకటయ్య,ఆంజనేయులు,మెరుగు శీను, రంజిత్ గౌడ్,సతీష్ గౌడ్, శ్రీను, షేరి యాదయ్య,కృష్ణయ్య,నాగన్న, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లపై తనిఖీలు, నకిలీ విత్తనాలపై హెచ్చరిక



పెద్దమందడి, 28 తీన్మార్ న్యూస్ : పెద్దమందడి మండల విత్తన టాస్క్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దమందడి, మణిగిల్ల గ్రామాల్లోని పత్తి విత్తన డీలర్ల వద్ద వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని, అలా చేస్తే విత్తన చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో వ్యవసాయాధికారి సైదులు యాదవ్, ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలి

**మండల సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ**

**మండలం వ్యవసాయ అధికారి గాయత్రి**

**మండలం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి,మే28(తీన్మార్ న్యూస్) : వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులను విక్రయించాలని ఎరువుల దుకాణాల యజమానులకు మండలం వ్యవసాయ అధికారి గాయత్రి,మండలం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం అన్ని వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్ల వద్ద తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగు మందులు రికార్డులు,విత్త నాల నిల్వలను పరిశీలించారు.కాలం చెల్లిన పురుగుమందులు,నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు.కాలం చెల్లిన విత్తనాలు,నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచుకోవద్దని కోరారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు.రైతులకు నకిలి విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని తెలిపారు.నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డీలర్లను అదేశించారు. విత్తనాలు, పురుగుమందులు,ఎరువుల లైసెన్స్‌లు మరియు వాటి గడువు తేదీలను పరిశీలించారు. గడువు మించిన ఉత్పత్తులు ఎక్కడైనా ఉన్నాయా అనే విషయాన్ని కూడా చెక్ చేశారు. ఉత్పత్తుల నాణ్యతపై కఠినమైన సూచనలు జారీ చేశారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని పేర్కొన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన రైతుకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని, బోర్డుపై ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నకిలీ మందులు, విత్తనాలను విక్రయిస్తే వ్యవసాయాధికారులకు సమాచారం అందించాలని, వారి గుర్తింపును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ అమలు

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2న యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్**

**పథకం అమలుపై కలెక్టర్ లతో డిప్యూటీ సీఎం వీసీ**



వరంగల్ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పాల్గొని, రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం



చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉ పాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ రామీరెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి సురేష్, ఎల్ డి ఎం రాజు జిల్లా బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్లు పుష్ప, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సమస్యలు పరిష్కరించాలి

**ఈనెల 30న కలెక్టరేట్ వద్ద ధర్నా**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు**

**ఎస్ అజయ్ మండల అధ్యక్షులు శంకర్ లు పిలుపు**



ఆత్మకూర్ మే 28 తీన్మార్ న్యూస్:- ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మండల అధ్యక్షులు శంకర్ లు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రోజు గ్రామీణ ఉపాధి హామీ ప్రదేశానికి సందర్శించి అక్కడి కూలీలతో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనిచేస్తున్న 8 వారాలైన పడని కూలి డబ్బులు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనేక పోరాటాల వల్ల వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పనిని కేంద్ర ప్రభుత్వం నిర్మిరియం చేస్తుందని ఆయన అన్నారు. కావున వెంటనే పాత బకాయిలను విడుదల చేసి పని ప్రదేశాలలో వాటర్ టెంట్ మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు సమ్మర్ అవేలన్స్ ఇవ్వాలని పనిచేసిన కూలీలకు వెయ్యి నుండి 150 రూపాయలు మాత్రమే పడుతున్నాయని వెంటనే ఎనిమిది వారాల కూలీ డబ్బులు విడుదల చేయాలని లేనియెడల కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సిబ్బందికి ఆరు నెలల జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అని పెండింగ్ జీతాలతో పాటు సిబ్బందికి పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి అదే విధంగా పాత జాబ్ కార్డులలో కొత్తవారిని చేర్చాలని డిమాండ్ చేశారు ఈనెల 30న ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టే కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాకు కూలీలు తరలిరావాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు చంద్రమ్మ, గోవిందు,పెంటన్న, అలివేల,గోపి ,రఘు, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు

**జన హృదయాలలో చిరస్మరణీయుడు ఎన్టీఆర్**

ఆత్మకూర్ మే 28 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఆయన అభిమానులు పట్టణ కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన హృదయాలలో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని ఆయన అభిమానులు ఆయన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డి అశోక్ అశోక్ కుమార్ రావు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టెల మండి రాములు, బాలకృష్ణ ఫ్యాన్స్ ఎస్టిడి శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ్,లక్ష్మన్న గౌడ్, జూరాల రవి, జగన్,కోట్ల వెంకటేష్, కట్టెల మండి రాజు,గుంటిపల్లి హనుమంతు,ఎనుముల రామన్న, మేస్త్రి వెంకటన్న,మాసన్న,మేస్త్రి శీను తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ డీకే అరుణమ్మను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



ఆత్మకూర్ మే 28 తీన్మార్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టిట్యూ కమిటీ చైర్ పర్సన్ గా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మను నియమించి కీలక బాధ్యతలు ఇవ్వడం సంతోష దాయకమని ఆత్మకూరు మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ వాక్ బోర్డ్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణమ్మకు ఎఫ్సీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించడం ఎఫ్సిఐ బలోపేతం కావడానికి అరుణమ్మ ఖుషి ఎంత అవసరమని గుర్తించి పదవి కట్టబెట్టడం ఆనందాయకమని ఆహార ఉత్పత్తులు ధాన్యం సేకరణలో నూతన ఉరవడిని తీసుకొచ్చి తెలంగాణ పేరును దశదిశల తీసుకుపోయే విధంగా కృషి చేసినందుకు ఆత్మకూరు మండలం బిజెపి నాయకులు బుధవారం రోజు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ మరియు మండ్ల సురేష్, శ్రవణ్ కుమార్, మధు పలువురు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలు అధిక రుసుము తీసుకోకూడదు

**జిలా మేనేజర్ రాజు కుమార్**



వరంగల్ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదని ఈ జిల్లా మేనేజర్ రాజు కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ , ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే

కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్‌ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



రేగొండ, మే 28 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలంలోని కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం సింగరేణి పిసి కార్మికుడు నేర్పాటి మొగలిని మంగళవారం అర్ధరాత్రి బూడిదల వారి ఢీ కొట్టింది. ఈ గతంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు ఘటన స్థలము చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మొగిలి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా లాభసాటి వ్యాపారం చేయాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2న యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్**

**అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం సమీక్షా**




హనుమకొండ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీను, ఈ డి ఎస్సి కార్పొరేషన్ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం అధికారుల సమీక్ష సమావేశం

**పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదిక పైన అంగన్వాడి భవన నిర్మాణాలు పూర్తి చేయాలి, దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో.. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతుల్లో ఉంది, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు పాఠశాలలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలను అందులోకి మార్చాలన్నారు. త్వరలోనే అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తాం. అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు, అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించాలి. అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలి. అంగన్వాడీ కేంద్రాలలో కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే తిరస్కరించాలి. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అలనా పాలన చూసుకోవడం కోసం క్రష్ కేంద్రాల ఏర్పాటు. వయోవృద్ధుల సంక్షేమానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలి. త్వరలోనే అంగన్వాడీ కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం. వేసవి సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వికలాంగులకు విందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. వయోవృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు ప్రారంభించాలి. తప్పుడు సమాచారం పై వార్తలు రాస్తే కేసులు పెడతాం. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పిల్లల అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

# పశువుల అక్రమ రవాణా ముఠాను పట్టుకున్న పోలీసులు



కాటారం, మే 28 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాట్రా మండలంలో బుధవారం అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిని కాటారం పోలీసులు పట్టుకున్నారు. కాటారం సబ్ డివిజన్ ఉండే కాకుండా చతిస్గడ్ మహారాష్ట్ర నుండి జాతీయ రహదారి గుండా పెద్ద ఎత్తున పశువుల రవాణా జరుగుతుంది అని ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం రాత్రి కాటారం పోలీసుల పెట్రోల్ చేస్తున్నారు చతిస్గడ్ నుండి హైదరాబాద్కు బస్సులో ల్యాండ్లు అక్రమంగా రవాణా చేస్తుండగా అనుమానంతో వ్యాప్తంగా వ్యాన్లు 30 పశువులు ఉన్నాయి. పట్టుకున్న ప్రజలను భూపాలపల్లి మండలము రాంపూర్ గోసాల తరలించినట్లు కాటారం తెలిపారు. అధికారి డాక్టర్ ధీరజ్ హెడ్ కానిస్టేబుల్ రమణయ్య కాటారం ట్రైన్ ఎస్సై గీత ఉన్నారు.



# ప్రకృతి విపత్తుల నేపథ్యంలో వాలంటీర్లు సేవలు అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం**




హనుమకొండ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖ ల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చనే వివరాలను శిక్షణ కార్యక్రమంలో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**పంచతంత్ర థీమ్ తో పార్క్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం , పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ, సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, 15 రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ డి ఈ రాజ్ కుమార్, %రాజు% మహిపాల్ పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేత



ఆత్మకూర్ మే 28 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో జూన్ మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరగబోయే గ్రామ దేవతల విగ్రహా ఆవిష్కరణ మరియు బొడ్రాల కార్యక్రమం సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామ దేవతలకు లక్ష రూపాయలను విరాళంగా అందజేసిన రహిమతుల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంవి రామన్ హై స్కూల్ అధినేత ఎం శ్రీధర్ గౌడ్, రవి కుమార్ యాదవ్, గొల్ల రామకృష్ణ, గోపాల్పేట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రఘు, బాలకృష్ణ, కోట్ల వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ






**పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

మక్తల్ మే 28 తీన్మార్ న్యూస్:- మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక లో బుధవారం రోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కృష్ణ మండలానికి 400 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు నిన్నని ఏ అమ్మాయికైనా 25 సంవత్సరాలు నిన్నని ఏ అబ్బాయి కైనా వివాహం చేరదని అది చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఒక్క అర్హులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు అప్లికేషన్ పెట్టుకోవాలని సూచించారు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా అధైర్య పడవద్దని మీరు ప్రభుత్వ పథకాలకు అప్లై చేసినట్లయితే పైరవీకారులను నమ్మే మోసపోవద్దని నేరుగా మీసేవ దగ్గర్లో అప్లికేషన్ చేసుకొని అధికారులను సంప్రదించాలని సూచించారు.

ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4 లోగ కొనుగోల్లన్ని క్లోజ్ అవ్వాలి

**3 నెలల రేషన్ సరఫరా సాఫీగా జరగాలి**

**భూ భారతి సదస్సు లను పక్కాగా నిర్వహించాలి**

**జూన్ 3 నుండి బడిబాట**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేసేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ధాన్యం సేకరణ, 3 నెలల రేషన్ సరఫరా,భూ భారతి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంట సాగు, బడి బాట, సీజనల్ వ్యాధుల పైన సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్లోని సమావేశ హాల్ లో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకి సంబందించి

ఈ సీజన్ లో ఎన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగడంలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారిని కలెక్టర్ అభినందించారు. వర్షాల నేపథ్యంలో జూన్ 4 లోగ అన్ని కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు పక్రియ పూర్తి అవ్వాలన్నారు. ఇప్పటివరకు 1, లక్ష 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 32,066 మంది రైతులకు 335 కోట్ల నగదు జమ అయ్యిందన్నారు. సన్న వడ్ల కి 5345 రైతులకు 9.69 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు

**3 నెలల రేషన్ కోటా**

రాష్ట్ర ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో 3 నెలల రేషన్ ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సాఫీగా లబ్ధిదారులకు అందించాలన్నారు. 3 నెల ల రేషన్ ని %మీూ% పాయింట్ నుండి ఒకేసారి లిఫ్ట్ చేసుకోవడం లబ్ధిదారులకు అందించడం అనే అంశాల పైన రేషన్ డీలర్ లతో తహసీల్దార్ లు రివ్యూ చేయాలన్నారు. మూడు నెలల థంబ్, ఐరిష్, గుర్తింపు ఒకేసారి లబ్ధిదారుల నుండి జాగ్రత్త గా తీసుకోని 30 జూన్ లోగ 3 నెలల రేషన్ ఇవ్వడం పూర్తి కావాలన్నారు. ప్రజాపాలన, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు వెరిఫికేషన్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వచ్చే రేషన్ కోటాలో అర్హులైన వారికి లబ్ధి చేకూరాలన్నారు. 3నెలల రేషన్ సరఫరా గురించి లబ్ధిదారులకు విస్తృత ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకి గురించి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం ఎంత వేగంగా జరిగితే అంత తొందరగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని త్వరగా పూర్తి చేయాలనీ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాలన్స్ ఉన్న గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక కి సంబందించిన వెరిఫికేషన్ త్వరగా జరగాలన్నారు. మంజూరు అయిన ఇళ్ల కి సంబందించి ఆయా నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కు ఉచితంగా ఇస్తున్న ఇసుక గురించి ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ రవాణా వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతీ తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీస్ లో ఇందిరమ్మ మాడల్ ఇల్లును జూన్ 2 లోగ ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా ను ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు.

**రాజీవ్ యువ వికాసం పథకం**

గురించి మాట్లాడుతూ మండలాల్లో పెడుతున్న యూనిట్స్ వివరాల జాబితా ను ఎంపీడీఓ లు ఇవ్వాలన్నారు. సిమెంట్, ఇటుక బట్టి యూనిట్ ఏర్పాటు కు కూడా అవకాశం కల్పించాలన్నారు భూ భారతి గురించి మాట్లాడుతూ జూన్ 3 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు ప్రతీ గ్రామం లో భూ భారతి సదస్సులను పక్కాగా నిర్వహించాలని దీనికి సంబందించి యాక్షన్ ప్లాన్ ను తహసీల్దార్ లు రేపటి లోగ సమర్పించాలన్నారు. ప్రజలకు అనుగుణంగా ఉ ండే ప్రదేశంలో సదస్సులను పెట్టాలన్నారు. సదస్సుల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ముందు రోజు టామ్ టామ్ వేపించాలన్నారు. సదస్సులో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టెంట్, తాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు వ్యవసాయం గురించి మాట్లాడుతూ జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు ఉన్నాయని జూన్ 5లోపు అన్ని రైతు వేదిక లలో విత్తనాల మీద రైతులకు అవగహన కల్పించాలన్నారు. బోర్డు లు ఉన్నాయా లేదా, విత్తనాల రిజిస్టర్ లు మెయింటైన్ చేస్తున్నారా లేదా అని ఫర్టిలైజర్ షాప్ లను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతీ ఒక్కరు. రిసిప్ట్ తీసుకునేలా అలాగే విత్తనాలు కొనే ముందు ఒకటి కి పది సార్లు చెక్ చేసి తీసుకునేలా రైతులకు తెలియపరచలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోలులో రైతులకు సహకరించాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గురించి మాట్లాడుతూ జూన్ 3 నుండి బడిబాట ప్రారంభం కావాలని అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు గురించి మాట్లాడుతూ వానాకాలం మొదలయిందని ఎక్కడ సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ లో ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని స్కూల్ లలో శానిటేషన్ పక్కాగా జరగాలన్నారు. డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా వైద్య, ఆరోగ్య , పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ అధికారులు వారి పరిధిలో అన్ని కార్యక్రమాలు జరగాలన్నారు. ఒకవేళ ఎక్కడ అయిన కేసులు నమోదు అయ్యిందని తెలియగానే ఆ ప్రాంతం లో పక్క వారికి ప్రబలకుండ శానిటేషన్ నిర్వహించాలన్నారు. గ్రామ సభలో సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీ ఓ లు,సివిల్ సప్లై DM, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, పి.డి హౌసింగ్,జిల్లా వ్యవసాయ అధికారి,DCSO, డి, ఆర్, డి, ఓ ఈడి ఎస్సి కార్పొరేషన్, బి సి, ఎస్సి, మైనారిటీ శాఖ సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆపరేటివ్ అధికారి మున్సిపల్ కమిషనర్, AO కలెక్టరేట్ తహసీల్దార్ లు ,ఎంపీడీఓ లు పాల్గొన్నారు

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ అమలు

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2న యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**




ములుగు జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలసి పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో రాజీవ్ యువ వికాస్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**నిరుద్యోగులతో కిటకిటలాడిన ఎంపీడీవో కార్యాలయం**

**నిరుద్యోగులకు తప్పని అవస్థలు**

**కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం**



ములుగు, మే 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయం రాజీవ్ యువ వికాస్ బ్యాంకింగ్ అధికారుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం వచ్చిన నిరుద్యోగులతో కిటకిటలాడింది. ములుగు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువతీ యువకులు ఉదయం 11 గంటల నుంచే ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.

సాయంత్రం 6 గంటల వరకు కూడా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగడంతో, కార్యాలయంలో నిరుద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు వాపోయారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కోరారు.





# రాజీవ్ యువ వికాసంపై డిప్యూటీ సిఎం సమీక్షా

**లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**జూన్ 2న లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద నిరుద్యోగ యువత లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసేలా పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాస పథకం అమలుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాస పథకం అమలు చేయనున్నదని అన్నారు. యువ వికాసం పథకం క్రింద ఇచ్చే ఆర్థిక సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పొందాలని, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, జిఎం సిద్దార్థ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ఆత్మకూర్,అమరచింత మండలాలలో ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు**



ఆత్మకూర్/అమరచింత మే 28 తీన్మార్ న్యూస్:- ముంచుకొచ్చిన వర్షాకాలం ముందుగానే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతాంగం తమ తమ వ్యవసాయ పొలాలలో భూములు దుక్కి దున్ని విత్తనాలు వేసుకుంటున్న సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ మరియు అమరచింత మండల కేంద్రాలలో ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ అమరచింత ఎస్సై సురేష్ లు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని వివిధ ఫర్టిలైజర్ షాపులపై టాస్క్ ఫోర్స్ సిబ్బందితో మరియు పోలీస్ శాఖ సిబ్బందితో దాడు నిర్వహించి తనిఖీలు నిర్వహించారు. రైతాంగం వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులు చేసి వివిధ రకాల పంటలు పండిస్తున్నారు అని అలాంటి రైతుల కష్టం దోపిడీ చేయకుండా నష్టం జరగకుండా రైతాంగం కోసం పోలీసులు నిరంతరం నకిలీ విత్తనాలు ఎరువులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ ప్రతినిత్యం ఫర్టిలైజర్ షాపులపై దాడులు చేస్తున్నామని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ అమరచింత ఎస్సై సురేష్ లు పేర్కొన్నారు. ఫర్టిలైజర్ షాప్ యజమానులు తక్కువ ధరలకు నాణ్యతలేని విత్తనాలు ఎరువులు తదితర క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్నారని ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ఎప్పటికప్పుడు ఈ దాడులు నిర్వహించి రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నామని అందులో భాగంగానే బుధవారం రోజు ఫర్టిలైజర్ షాపులపై ప్రత్యేకంగా పెట్టడం జరిగిందని ఎవరైనా అధిక ధరలకు రషీద్ లేకుండా మందులు ఎరువులు విక్రయిస్తే సంబంధిత షాపులను సీజ్ చేయడమే కాక కఠినమైన కేసులు నమోదు చేస్తామని ఎస్ పి హెచ్చరించారు గతంలో నక్కలు విత్తనాల వల్ల రైతుల నష్టపోయిన విషయం అందరికీ తెలిసిన అయినప్పటికీ ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఫెర్టిలైజర్ యజమానులు నకిలీ ఎరువులు విత్తనాలు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్నారని అందుకే ఈ దాడులు నిర్వహించామని ఆయన తెలిపారు రైతులకు కూడా వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన ఎరువులు విత్తనాలను క్రింది సంహారక మందులను ఉపయోగించుకోవాలని నాణ్యతలేని నకిలీ విత్తనాలను ఎరువులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని వారు తెలిపారు. ఇట్టి దాడుల్లో టాస్కోర్స్ సిబ్బంది ఆత్మకూర్ ఎస్ఐ నరేందర్ అమరచింత ఎస్సై సురేష్ ఆత్మకూర్ ఏవో వినయ్ అమరచింత ఏవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణాపై కలెక్టర్ విస్తృత పర్యటన





మహబూబాబాద్ జిల్లా, మే 28 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట, చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉ ండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు, ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత మండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.



# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్దిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా, యావద్దేశా నికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

## భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు

## పాలకలు చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు



ముంబై, మే 28: ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వం-ర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి. ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద్రప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం... ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

## కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే

## ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు

**హైదరాబాద్, మే 28:** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకి రాకున్నా నష్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు.



మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక పక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# కలియుగంలో భగవన్నామస్మరణమే

**తిరుమల, మే 28:** కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తులస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు.అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భగవంతుణ్ని చేరడానికి నామస్మరణే సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది.



ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు.నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణ మవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటిచెప్పారు. భగవంతుని అనుగ్రహం పొందడానికి, ఆయన ప్రేమను పొందడానికి ప్రేరణ భక్తి ఒక్కటే. భగవానుని ఆశీస్సులతో నిత్యజీవితంలో ఎదురయ్యే కష్టనష్టాల నుంచి ఉపశమనం పొందడానికి కూడా ప్రేరణ ఇస్తాయి. ఉన్నంతలో సంతృప్తిగా, సంతోషంగా, జీవన విధానాన్ని తీర్చిదిద్దుకునేందుకు ఆధ్యాత్మికత అన్నది దోహపడుతుంది. అంతెందుకు మనమంతా సన్మార్గంలో పయనించాలన్న బలమైన భావన, విశ్వాసం ఏర్పడుతాయి. వేదాంతపరమైన అంశాలను, గురువుల బోధనను, మత గ్రంథాలలో ప్రస్తావించిన విషయాలను కొంత వరకైనా అవగాహన చేసుకొని ఆచరణ చేయడం మంచింది. అయితే ఆచరణలో పెట్టకుండా ఎన్ని ప్రబోధాలు విన్నా, ఎన్ని గ్రంథాలు పారాయణం చేసినా ప్రయోజనం ఉండదు. మన రామాయణ, భారత, భాగవతాది గ్రంథాల్లో వచ్చే కథలన్నీ ఇలాంటి స్ఫూర్తిని రగిలిస్తాయి. పురాణాలు, ప్రబంధాలు ప్రబోధించిన ధర్మాలను, జీవన విధానాలను ఆచరణలో పెట్టుకుని,భక్తిభావనలో ముందుకు సాగితే జీవితం సుఖమయం కాగలదు.

# లక్నో చెత్త రికార్డు నమోదు

**లక్నో:** ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది. ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది. ఈ సీజన్ లో ముందుగా మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. అప్పుడు కూడా రిషబ్ పంత్ జట్టు



ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే తాజాగా ఆర్సీబీపై 227 పరుగులు చేసిన తర్వాత కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్ లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్నప్పుడు రిషబ్ పంత్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సెంచరీ చేశాడు. ఆర్సీబీపై 61 బంతుల్లో 118 పరుగులు చేసి రిషబ్ పంత్ అజేయంగా నిలిచాడు. ఇందులో 11 ఫోర్లు, 8 సిక్సర్లు రిషబ్ పంత్ బ్యాట్ నుంచి వచ్చాయి.

# ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్‌సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. ఆర్‌సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది. ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్‌సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. ఆర్‌సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్‌సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి. టాప్ 2లో నిలిస్తే ఫైనల్‌కు చేరుకునే ఆర్‌సీబీ చరిత్ర ఈసారి టైటిల్ గెలిచి కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.

# మనసు గెలుచుకున్న పంత్..




**లక్నో:** ఐపీఎల్ 2025 లీగ్ దశలో చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా ముగిసింది. లక్నోలో జితేష్ శర్మ ఆర్‌సిబిని టాప్-2కి తీసుకెళ్లాడు. 33 బంతుల్లో 85 పరుగులు చేసిన అతని ఇన్నింగ్స్ మొత్తం మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. కానీ అంతకు ముందు ఒక చిన్న చిలిపి సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. లక్నో సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో అతనిని మన్కడ్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ కెప్టెన్ రిషబ్ పంత్ తరువాత అప్పీల్‌ను ఉపసంహరించుకున్నాడు. దిగ్వేష్ రతి జితేష్ శర్మను మన్కడేట్ చేశాడు. రిషబ్ పంత్ అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్నాడు కానీ విరాట్ కోహ్లీ ఈ చర్యపై చాలా సీరియస్ అయ్యాడు. క్వాలిఫయర్ 1 చేరుకోవడానికి ఆర్‌సిబికి రికార్డు ఛేజింగ్ అవసరం. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్, స్టాండ్-ఇన్ కెప్టెన్ జితేష్ శర్మ జట్టును ఈ లక్ష్యం వైపు నడిపించాడు. అతను పూర్తి ఫామ్‌లో ఆడుతూ ఎకానా స్టేడియంలో రన్ రేట్‌ను 10 కంటే తక్కువగా తీసుకువచ్చాడు. మ్యాచ్‌ను మలుపు తిప్పడానికి చివరి ప్రయత్నంగా, %బూా+% బౌలర్ దిగ్వేష్ రాఠి 17వ ఓవర్‌లో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో రనౌట్‌కు ప్రయత్నించాడు. జితేష్ క్రీజు వెలుపల బాగా ఉన్నప్పుడు తన ఆట ప్రారంభమైంది. కానీ రీప్లేలలో రతి తన బౌలింగ్ యాక్షన్ పూర్తి చేసినట్లు తేలింది. కాబట్టి రనౌట్ చెల్లదు. %బూా+% కెప్టెన్ రిషబ్ పంత్ కూడా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి అప్పీల్‌ను ఉపసంహరించుకున్నాడు. అయితే, థర్డ్ అంపైర్ నాటౌట్ నిర్ణయం తీసుకున్న తర్వాత, జితేష్ ఒక నిట్టూర్పుతో పంత్‌ను కౌగిలించుకున్నాడు. అదే సమయంలో, పెవిలియన్‌లో దిగ్వేష్ చేసిన ఈ చర్యను చూసి విరాట్ కోహ్లీ కోపంతో ఊగిపోయాడు. అతను పట్టుకున్న బాటిల్‌ను గ్లాసుపైకి విసిరేశాడు. దిగ్వేష్ రతి మన్కడ్ ప్రయత్నం క్రికెట్ క్రీడా స్ఫూర్తిపై చర్చకు దారితీసింది. అతను ఇప్పటికే %ఖూా% 2025లో ఒక మ్యాచ్ కోసం సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అతని 'నోట్‌బుక్ సెలబ్రేషన్'పై కూడా వివాదంలో చిక్కుకున్నాడు. కెప్టెన్ రిషబ్ పంత్ అప్పీల్‌ను ఉపసంహరించుకోవడం ద్వారా క్రీడా స్ఫూర్తికి ఒక ఉదాహరణగా నిలిచాడు. ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే, టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, కెప్టెన్ రిషబ్ పంత్ తుఫాను సెంచరీ ఇన్నింగ్స్ కారణంగా 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండవ సెంచరీని సాధించాడు. 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 అద్భుతమైన సిక్సర్లతో అజేయంగా 118 పరుగులు చేశాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు త్వరిత ఆరంభాన్ని ఇచ్చారు. కోహ్లీ 54 పరుగులతో అర్ధ సెంచరీ చేశాడు. దీని తర్వాత, తప్పిపోయిన మన్కడ్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, జితేష్ శర్మ %=జదీ%కి విజయాన్ని అందించాడు. స్టాండ్-ఇన్ కెప్టెన్ కేవలం 33 బంతుల్లో అజేయంగా 85 పరుగులు చేశాడు. జట్టు ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇలా చేయడం ద్వారా అతను మ్యాచ్ ఫలితాన్ని మార్చాడు. మయాంక్ అగర్వాల్ అతనికి మంచి మద్దతు ఇచ్చి 41 పరుగులు చేశాడు. ఆర్‌సిబి ఈ లక్ష్యాన్ని 6 వికెట్లు మిగిలి ఉండగా, 8 బంతులు ముందుగానే సాధించింది.

# టికెట్ల కోసం హెచ్‌సీఏ సెక్రటరీ బెదిరింపులు

## హెచ్‌సీఏ వర్సెస్ సన్‌రైజర్స్ వివాదం

## అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి

**హైదరాబాద్:** సన్ రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ జట్ల మధ్య జరిగిన వివాదం మరో మలుపు తిరిగింది. ఈ వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు తెలిశాయి. హెచ్‌సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయని సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ అదనపు టికెట్ల కేటాయింపు వ్యవహారంలో విచారణ జరిగిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ సెక్రటరీ జగన్మోహన్ రావు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. నిజానికి ఇప్పటికే ప్రతి మ్యాచ్‌కు సంబంధించి పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది.. ఇక నిబంధనలకు మించి ఫ్రీగా 10 శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పగా, ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారని తెలుస్తోంది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఫ్రాంచైజీని సెక్రటరీ.. ఇబ్బందుల గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు కూడా వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను హెచ్‌సీఏ పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా.. హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తయి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పాసుల విషయంలో హెచ్ సీఏ ఇబ్బందులు పెడుతున్నట్లు ఫ్రాంచైజీ వర్గాలు ఆరోపణలు చేశాయి. ఇందుకు సంబంధించిన ఒక మెయిల్ కూడా బహిర్గతమైంది. అలాగే, పాసుల కోసం హెచ్‌సీఏ తమను బెదిరింపులకు గురి చేసిందని SRH యాజమాన్యం సంచలన ఆరోపించింది. పాసులు ఇవ్వకపోతే స్టేడియంలోని కొన్ని బాక్సులకు తాళాలు వేసి ఇబ్బందులు పెట్టారని పేర్కొంది.. ఇలాగైతే తమ వల్ల కాదని.. తాము వేరే చోటుకు వెళ్లిపోతామని హెచ్?సీఏకి సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్? లేఖ రాసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి, నష్ట నివారణ చర్యలకు దిగింది. విజిలెన్స్ విచారణకు ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తై, నివేదికను ప్రభుత్వానికి అందడంలో పలు విషయాలు బహిర్గతం అయ్యాయి.

# 58 మందిలో వైభవ్ సూర్యవంశీదే అగ్రస్థానం

**గుజరాత్ :** ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.





# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్

## పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్

గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ- లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు- చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.




## దీపికా పదుకొణె.. ఇది అస్సలు కరెక్ట్ కాదు!

టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పిరిట్ మూవీ వర్క్స్‌తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా.. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ను స్టార్ట్ చేయనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. సెట్స్ లోకి వచ్చేందుకు ప్రభాస్ కూడా రెడీ అవుతున్నారు! అదే సమయంలో రీసెంట్ గా సందీప్ వంగా హీరోయిన్ పేరు అనౌన్స్ చేశారు. స్టార్ బ్యూటీ దీపికా పదుకొణెను ఫిమేల్ లీడ్ నుంచి తప్పించారు. యానిమల్ మూవీతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న త్రిప్తి డిమ్రిని హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. దీంతో దీపికాను ఎందుకు తప్పించారోనని సోషల్ మీడియాలో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు.

అప్పుడే కరెక్ట్ గా సందీప్ నెట్టింట పోస్ట్ పెట్టారు. స్టార్ హీరోయిన్ కు చెందిన పీఆర్ టీమ్ తన స్టోరీని లీక్ చేసే ప్రయత్నం చేస్తోందంటూ ఆయన ఆరోపించారు. డర్టీ పీఆర్ గేమ్స్ అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఎక్స్ లో పోస్ట్ పెట్టి మండిపడ్డారు. దర్శకుడిగా తాను కథ రాయడం కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడతానని, సినిమానే ప్రపంచమని చెప్పారు. “ఇటీవల నేను ఓ స్టార్ హీరోయిన్ కు స్టోరీ చెప్పాను. 100% నమ్మకంతో వివరించాను. అప్పుడు అనధికారిక నాన్ డిస్ క్లోజర్ అగ్రిమెంట్ ఉన్నట్లే లెక్క. అందుకే స్టోరీని ఎవరికీ చెప్పకూడదు. కానీ లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక యంగ్ హీరోయిన్ ఎదగకుండా చేయడం.. ఎంతో కష్టపడి రాసుకున్న నా కథను లీక్ చేయడం.. ఇదేనా ఫెమినిజం అంటే?” అంటూ ఫైర్ అయ్యారు.






# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ

గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హిరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్-టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.



## బ్యాక్ టు బ్యాక్ హిట్‌తో మీనూ మేడం బిజీ బిజీ

టాలీవుడ్‌లో ప్రస్తుతం మీనాక్షి చౌదరి టైం నడుస్తోంది. రాబోయే రోజుల్లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడు నటించబోతుంది. గత ఏడాదిలో లక్కీ భాస్కర్ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో వెంకటేష్‌తో కలిసి అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, వెంకటేష్ మాజీ ప్రియురాలు అయిన మీనూ పాత్రలో ఈమె నటించి మెప్పించింది. ముఖ్యంగా మీనాక్షి చౌదరి అందంతో పాటు, అభినయం తో మెప్పించింది. గత ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాలో నటించింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించడంతో పాటు, ఆ సినిమా హిట్ కాకపోవడంతో మీనాక్షి చౌదరికి నిరాశే మిగిలింది. ఆ తర్వాత తమిళ్ సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి ది గోట్ సినిమాలోనూ నటించింది. ఆ సినిమాతో తమిళనాట కూడా ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. అయితే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్‌లోనే ఈమెకు ఎక్కువగా ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం ఈమె రెండు క్రేజీ సినిమాల్లో ఈమె నటిస్తుంది. ఆ రెండు సినిమాల్లో ఒకటి ఈ ఏడాది విడుదల కానుండగా, మరోటి వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## క్రేజీ ప్రాజెక్ట్ దక్కించుకున్న డ్రాగన్ బ్యూటీ

ఈ ఏడాది ఆరంభంలో 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్రాగన్ సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో కయాదు లోహర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. అంతకు ముందు తెలుగులో అల్లూరి అనే సినిమాలో నటించిన ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు. కానీ డ్రాగన్ సినిమాతో తెలుగులోనూ ఈమెకు మంచి పాపులారిటీ దక్కడం మాత్రమే కాకుండా టాలీవుడ్ నుంచి పిలుపు అందింది అనే వార్తలు వస్తున్నాయి. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే ఆ తెలుగు సినిమాలు ఏంటి అనే విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం తమిళ్‌లో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తాజాగా మలయాళ సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఐయామ్ గేమ్ అనే సినిమాలో కయాదుకు ఛాన్స్ దక్కిందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా దుల్కర్ సల్మాన్‌కి అన్ని భాషల్లోనూ అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈయన చేసిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే దుల్కర్ సల్మాన్ మలయాళంలో సినిమా చేస్తూ ఉన్నా కూడా తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అలాంటి క్రేజీ స్టార్ సినిమాలో కయాదు నటించడం వల్ల కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463